



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
డిసెంబరు 22, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## దేశ వ్యతిరేకి కాంగ్రెస్!

**అక్రమ చొరబాటుదారులకు అండదండలు ఇస్తోంది**

**అధికారమే ఆ పార్టీ ఏకైక లక్ష్యం: ప్రధాని మోదీ ధ్వజం**

**ఓటర్ల జాబితా సవరణకు వ్యతిరేకత వెనుక ఓటు బ్యాంకు రాజకీయం**

**నామ్‌రూప్‌లో రూ.10,601 కోట్ల ఎరువుల కర్మాగారం ప్రారంభం**

నామ్‌రూప్, డిసెంబరు 22: ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్‌పై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశ వ్యతిరేక కార్యకలాపాల్లో ఆ పార్టీ నిమగ్నమైందని, బంగ్లాదేశ్ నుంచి వచ్చిన అక్రమ చొరబాటుదారులు అసోంలో స్థిరపడేందుకు అన్ని విధాలా అండదండలు ఇస్తోందని ఆరోపించారు. అధికారమే కాంగ్రెస్ పార్టీకి ఏకైక లక్ష్యమని, దేశ భద్రత, ప్రజల ప్రయోజనాలు ఆ పార్టీకి ఏమాత్రం పట్టవని ధ్వజమెత్తారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న అసోంలో దిబ్రుగడ్ జిల్లా

(మిగతా 2వ పేజీలో)

## రోడ్డు మీద కాదు.. అసెంబ్లీలోనే నీళ్లపై తేల్చుకుందాం

**కృష్ణా-గోదావరి జలాలపై సభలో చర్చకు సిద్ధమని సీఎం రేవంత్ రెడ్డి సవాల్**

**కృష్ణా జలాల్లో 36 శాతానికి సంతకం పెట్టింది కేసీఆరే: క్షమాపణ చెప్పాలి**

**ఉమ్మడి రాష్ట్రం కంటే పదేళ్ల కేసీఆర్ పాలనలోనే తెలంగాణకు ఎక్కువ నష్టం**

**అసెంబ్లీకి వస్తే గౌరవంగా చూసుకోవడం నా బాధ్యత**

**ఏపీ ప్రాజెక్టులను పొగిడిన వీడియోలను సభలు జరిగే చోట ప్రదర్శిస్తాం**



హైదరాబాద్, డిసెంబరు 21 : కృష్ణా, గోదావరి జలాల విషయంలో రోడ్లపై నినాదాలు అవసరం లేదని, అసెంబ్లీలోనే నిజాలు%-%నీరును తేల్చుకుందామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సవాల్ విసిరారు. ఉమ్మడి రాష్ట్రంతో పోలిస్తే కేసీఆర్ పదేళ్ల పాలనలోనే తెలంగాణకు నీటి విషయంలో తీవ్రమైన అన్యాయం జరిగిందని ఆయన ఆరోపించారు. కృష్ణా జలాల్లో ఏపీకి 64 శాతం, తెలంగాణకు 36 శాతం చాలని ఒప్పందంపై సంతకం పెట్టింది కేసీఆర్‌నేనని స్పష్టం చేశారు. ఆ సంతకంతో మహబూబ్‌నగర్, రంగారెడ్డి, ఖమ్మం జిల్లాల భవిష్యత్తుకు తూట్లు పొడిచారని విమర్శించారు. ఈ పాపానికి తెలంగాణ ప్రజలకు కేసీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కృష్ణా, గోదావరి జలాలపై సమగ్ర చర్చ కోసం జనవరి రెండో తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తామని సీఎం ప్రకటించారు. ఒక రోజు కృష్ణా జలాలపై, మరో రోజు గోదావరి జలాలపై చర్చిద్దామన్నారు. ఒక్కో అంశంపై రెండు రోజులైనా చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే ఆయన గౌరవానికి భంగం కలగకుండా చూసుకోవడం తన బాధ్యత అని హామీ ఇచ్చారు. సభకు వచ్చి చర్చిస్తేనే కేసీఆర్ క్రియాశీల రాజకీయాల్లో ఉన్నట్టని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, కల్వకుర్తి, పాలమూరు-రంగారెడ్డి, డిండి,

(మిగతా 2వ పేజీలో)




## అబద్ధపు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది

**నదుల అనుసంధానం పేరిట గోదావరి జల దోపిడీకి కాంగ్రెస్ మౌనం**

**పాలమూరు ఎత్తిపోతలకు జరుగుతున్న అన్యాయంపై రెండేళ్లుగా స్పందన లేదు**

**చంద్రబాబు ఒత్తిడితోనే డీపీఆర్‌ను కేంద్రం వాపస్ పంపింది: కేసీఆర్**

**కేంద్ర- రాష్ట్ర వైఖరిపై భారీ ప్రజా ఉద్యమానికి సిద్ధం**

హైదరాబాద్: అబద్ధపు హామీలతో ప్రజలను మోసగించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు తీవ్ర విమర్శలు చేశారు. నదుల అనుసంధానం పేరిట గోదావరి జల దోపిడీ జరుగుతున్నా, పాలమూరు%-%రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి అన్యాయం జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గం, శాసనసభా పక్షం, పార్లమెంటరీ పార్టీ నేతలతో సమావేశం అనంతరం కేసీఆర్ మీడియాతో మాట్లాడారు. "క్రమబద్ధంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణలో గ్యారంటీలు, బాండ్ పేపర్లు అంటూ ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. వంద శాతం సమ్మిళిత అభివృద్ధి మాదైతే, ఇప్పుడు ప్రజలకు శఠగోపం పెట్టే ప్రభుత్వం ఏర్పడింది. ఇది పూర్తిగా విఫలమైన పాలన" అని

(మిగతా 2వ పేజీలో)

## 420 హామీలను మూసీలో కలిపారా? లేక గాంధీభవన్‌లో పాతరేశారా?



**సోనియా గాంధీకి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి బహిరంగ లేఖ**

**కాంగ్రెస్ ఆరు గ్యారంటీల అమలుపై ఘాటు ప్రశ్నలు**

**రెండేళ్ల పాలనలో హామీలకు ఏమైంది? అని నిలదీత**

**ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని హెచ్చరిక**

న్యూఢిల్లీ: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు, మొత్తం 420 హామీల గతి ఏమైందని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీని ప్రశ్నించారు. అవి గాలికి వదిలేశారా? మూసీ నదిలో కలిపేశారా? లేక గాంధీభవన్‌లో పాతరేశారా? అంటూ తీవ్ర వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఈ మేరకు ఆదివారం సోనియా గాంధీకి ఆయన ఒక బహిరంగ లేఖ రాశారు. తెలంగాణ రైజింగ్%-%2047 విజన్ డాక్యుమెంట్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ఢిల్లీకి వచ్చి అందజేసిన సందర్భంగా, దానికి అనుగుణంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని సోనియా గాంధీ ఆకాంక్షించారని గుర్తుచేశారు. అయితే, 2023 అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో సెప్టెంబర్ 17న తుక్కుగూడలో నిర్వహించిన బహిరంగ సభలో కాంగ్రెస్ మేనిఫెస్టోను విడుదల చేసి, అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ఆమె స్వయంగా ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నికల్లో విజయం సాధించి కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్నప్పటికీ, ఆ హామీల అమలుపై ఎప్పుడైనా సమీక్షించారా? కనీసం ముఖ్యమంత్రి మిమ్మల్ని కలిసినప్పుడు అయినా వాటి అమలు గురించి ప్రశ్నించారా? అని కిషన్‌రెడ్డి నిలదీశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మరిచి తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం వంచిస్తోందని

(మిగతా 2వ పేజీలో)

## రాష్ట్రపతి నిలయంలో ఎట్‌హోం



**హాజరైన గవర్నర్ జిష్ణుదేవ్, సీఎం రేవంత్ రెడ్డి**

హైదరాబాద్, డిసెంబరు 21 : శీతాకాల విడిదిలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 'ఎట్ హోం'సికింద్రాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో తేనీటి విందుపలువురు రాజకీయ, పౌర ప్రముఖులకు రాష్ట్రపతి ఆతిథ్యంరాష్ట్రపతి ద్రౌపది ముర్ము తన శీతాకాల విడిదిలో భాగంగా సికింద్రాబాద్‌లోని బొల్లారం రాష్ట్రపతి నిలయంలో 'ఎట్ హోం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ తేనీటి విందుకు తెలంగాణ గవర్నర్ విష్ణుదేవ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా

(మిగతా 2వ పేజీలో)




# నా చిత్తశుద్ధిని నిరూపించుకున్న...మరి మీరు ఏంటి

**కార్పొరేటర్ బొంతుపై వెల్లువెత్తిన నిరసన.. చెల్లని చెక్కుతో భారీ ర్యాలీ.. కార్పొరేటర్ కు వ్యతిరేకంగా నినాదాలు.**

**మాట నిలబెట్టుకున్న సిసిఎస్ పద్మా రెడ్డి.. గుడిలో ప్రమాణం కోసం ఎదురుచూపులు.. ముందుకు రాని కార్పొరేటర్,అనుచరులు.**











కాప్రా, వార్త మిర్రర్, డిసెంబర్ 21 : జిహెచ్ఎంసి వార్డుల విభజనలో భాగంగా తలెత్తిన వివాదం చర్లపల్లి డివిజన్లో ముదిరి ముదిరి తారాస్థాయికి చేరింది. చక్రిపురం పేరుతో డివిజన్ ఏర్పాటు కాకుండా కుషాయిగూడ పేరుతో డివిజన్ ఏర్పాటు చేయాలంటూ స్థానికులు కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున ధర్నాలు, ఆందోళనలు, ర్యాలీలు చేసి నిరసన వ్యక్తం చేశారు. స్థానికుల అభ్యర్థనలను పరిగణంలోకి తీసుకొని దాదాపుగా కుషాయిగూడ పేరుతో డివిజన్ గా ఏర్పాటు చేసేందుకు జిహెచ్ఎంసి సుముఖత చూసినట్లు సమాచారం. చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి కుషాయిగూడ పేరు మార్పుకు తానే మొత్తం కృషి చేసినట్లు సోషల్ మీడియాలో ఓ వీడియో విడుదల చేశారు. కుట్రలు కుతంత్రాలు చేసిన వ్యక్తి స్థానికులను తప్పుదారి పట్టిస్తుందంటూ అందరూ ఏకమై కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ వ్యవహార శైలిపై ఏఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి తోపాటు బిజెపి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, పలువురు బాధితులు, స్థానికులు ప్రెస్ మీట్ పెట్టి తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. అడుగడుగున అక్రమ వసూళ్లకు పాల్పడ్డారని ధ్వజమెత్తారు. స్వచ్ఛందంగా బాధితులు ముందుకు వచ్చి ఎవరెవరు ఎంత ఎంత ఇచ్చారో వేదికపై ఏకరు పెట్టారు. ఇదిలా ఉండగా చక్రిపురం పేరును మార్చడంలో తానే కీలక పాత్ర పోషించినట్లు కార్పొరేటర్ బొంతు శ్రీదేవి విడుదల చేసిన వీడియోతో చక్రిపురం కాలనీ సంక్షేమ సంఘం పరిసర కాలనీల నాయకులు కార్పొరేటర్ తీరును నిరసిస్తూ పెద్ద ఎత్తున ఆందోళన చేసి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. దీంతో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పరిస్థితి రెంటికి చెడ్డ రేవడిగా తయారైంది. ఇక అంతా సమసి పోయిందనుకుంటున్న తరుణంలో వి. ఎన్. రెడ్డి నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చేతిరెడ్డి వెంకట్రామరెడ్డి పేరుతో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అనుచరుడు బత్తుల శ్రీకాంత్ యాదవ్ ఖబర్దార్ పద్మా రెడ్డి అంటూ ఓ ప్రకటన విడుదల చేశారు. తాను చేసిన ఆరోపణలపై కట్టుబడి ఉన్నానంటూ చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షుడు ఎంపల్లి పద్మా రెడ్డి సవాలు చేస్తూ ఆదివారం ఉదయం కుషాయిగూడ లోని శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో తడి బట్టలతో ప్రమాణం చేసి తేల్చుకుందాం రండి అంటూ శనివారం సాయంత్రం పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం 10 గంటలకు వందలాది మంది స్థానికులు, నాయకులు, ప్రజాప్రతినిధులు కుషాయిగూడ బస్టాండ్ చేరుకున్నారు. సిసిఎస్ అధ్యక్షుడు ఎంపల్లి పద్మా రెడ్డి క్షేత్రపాలకుడు హనుమంతుని సాక్షిగా పసుపు నీళ్లతో స్నానం చేసి తడి బట్టలతో ఎన్నికల సమయంలో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ వర్గం ఇచ్చిన చెల్లని 15 లక్షల రూపాయల చెక్కును ప్రదర్శిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. కుషాయిగూడ శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి దేవస్థానం చేరుకొని గంటల తరబడి ప్రమాణం కోసం కార్పొరేటర్, అనుచరులకు రాక కోసం గుడి ప్రాంగణంలో బైఠాయించారు. దారి పొడుగునా కార్పొరేటర్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. 12 గంటలకు కార్యక్రమాన్ని ముగిస్తూ నా చిత్తశుద్ధిని నేర్పించుకున్న మరి మీరేంటి అంటూ పద్మా రెడ్డి ప్రశ్నించారు. వాస్తవాలను ప్రజలకు గమనిస్తున్నారని తగిన సమయంలో తగిన రీతిలో ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, ఆయా కాలనీల సంక్షేమ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు ఇతర ప్రతినిధులు గణేష్ ముదిరాజ్, సారా అనిల్ ముదిరాజ్, గంప కృష్ణ, పిట్ల రాజు, మణికిరణ్, సారా వినోద్ ముదిరాజ్, భాస్కర్ పటేల్, సారా శ్రీధర్ ముదిరాజ్, బర్ల రామచంద్రారెడ్డి, కొండగళ్ల అశోక్, రామకృష్ణారెడ్డి, శాభాద్ దామోదర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, నారా శ్రావణ్, కందుల సత్యనారాయణ, రాజు గౌడ్, శ్రీనివాస, గాంధీ, రమేష్ రావు ,మహేష్, రాంబాబు, బుచ్చిరెడ్డి, కొండారెడ్డి, శ్రీనివాస్, అశోక్, కొండల్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి,సోలిపురం శంకర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, విజయ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో నిత్య ధ్యానం అమలుచేయాలి

## ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి ఆర్.యు.పి.పి వినతి

## జిల్లా శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 21 : ప్రస్తుత కాలంలో విద్యార్థులు విద్యా ఒత్తిడి, పరీక్షల భయం, డిజిటల్ వ్యసనాలు, ఆందోళన, ఏకాగ్రత లోపం వంటి సమస్యలతో మానసికంగా కుంగిపోతున్న నేపథ్యంలో, పాఠశాల స్థాయిలో నిత్య ధ్యానం అమలు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ జగిత్యాల జిల్లా శాఖ పక్షాన జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వేల్పుల స్వామి యాదవ్, ఎనగందుల రాజేంద్రప్రసాద్ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా, సనాతన ధర్మం, భగవద్గీతలో పేర్కొన్న ధ్యాన బోధనలను అమలు చేయాలని వినతి పత్రం అందజేశారు. భగవద్గీత ఆరో అధ్యాయంలో శ్రీకృష్ణుడు ఉపదేశించిన "యోగః కర్మసు కౌశలం" అనే వాక్యాన్ని ఉదహరిస్తూ, మనస్సు ఏకాగ్రతతో ఉంటే ప్రతి కార్యం సమర్థవంతంగా సాగుతుందని పేర్కొన్నారు. ధ్యానం నిత్యం చేయడం ద్వారా విద్యార్థుల్లో మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి వృద్ధి, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, కరుణ, సహనం వంటి మానవీయ విలువలు పెంపొందుతాయని, అలాగే ఒత్తిడి, భయాలు తగ్గుతాయని వినతిపత్రంలో వివరించారు. ఈ లక్షణాలు చిన్న వయసులోనే అలవడితే, భవిష్యత్తులో వారు బాధ్యతాయుతమైన పౌరులుగా సమాజ నిర్మాణానికి పునాదిగా నిలుస్తారని పేర్కొన్నారు. అందుకే తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థలతో పాటు ప్రైవేట్ పాఠశాలల్లో కూడా ప్రతిరోజూ పాఠశాల ప్రారంభ సమయంలో లేదా అసెంబ్లీ సమయంలో కొద్ది నిమిషాల ధ్యానం అమలు చేయాలని, ఉపాధ్యాయులకు అవసరమైన మార్గదర్శకాలు, శిక్షణ కల్పించాలని, విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరిచే విధంగా విద్యా విధానంలో ధ్యానాన్ని భాగం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు అలకట్టు సత్యనారాయణ, వేల్పుల రఘు, రాజ సాగర్, సోప్పరి శ్రీనివాస్, హరి ప్రసాద్, జ్యోతి, లక్ష్మి, శ్రీలత, సుంచుల నర్సయ్య, శ్రీకాంత్, రాజేశం, శ్రీనివాస్ స్వామి, తిరుపతి, చంద్రశేఖర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# విద్యా ప్రమాణాల్లో నూతన శిఖరాలను అధిరోహిస్తున్న ఓయూ



సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 21... సమర్థవంతమైన నాయకత్వంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సులతో ఉస్మానియా యూనివర్సిటీ నేడు నూతన శిఖరాలను అధిరోహిస్తుందనీ ఓయూ రిజిస్ట్రార్ ప్రొ. నరేష్ రెడ్డి అన్నారు. ఈ మేరకు జెనెటిక్స్, బయోటెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో 'సుస్థిర అభివృద్ధి కోసం బయోటాక్నాలజీ ఆవిష్కరణలు-2025 అనే ఆంశంపై గత రెండు రోజులుగా ఓయూలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సు ముగిసింది. ఈ ముగింపు సమావేశానికి ముఖ్యఅతిధిగా ఓయూ రిజిస్ట్రార్ ప్రొ నరేష్ రెడ్డి, గౌరవ అతిథిగా ఐసిఏఆర్-ఐఐఆర్ఆర్ డైరెక్టర్ డా. సుందరం, ప్రొ. ఎం. సత్యనారాయణ స్వామి, ఓఎస్టీ ప్రొ జితేంద్రకుమార్, సైన్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొ విజ్ఞులత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి దిశగా జరుగుతున్న బయోటెక్నాలజీ పరిశోధనల్లో అంతర్జాతీయ సహకారాన్ని ఓయూ కొనసాగిస్తుందన్నారు. రెండు రోజుల పాటు జరిగిన అంతర్జాతీయ సదస్సులో 490 మంది ప్రతినిధులు పాల్గొని ప్రపంచంలోని శాస్త్రీయ అన్వేషణలు, భవిష్యత్ సుస్థిర పరిష్కారాలపై చర్చించారు. దీంతో పాటుగా 21 మౌఖిక ప్రదర్శనలు, 177 పోస్టర్ ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో సదస్సు కన్వీనర్ ప్రొ సురేఖావాణి, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ సింగం ప్రశాంత్, అధ్యాపకులు, పీహెచ్ఎ విద్యార్థులు, పీజి విద్యార్థులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్ ఎస్ కె ఫౌండేషన్ ఆర్థిక సహాయం

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామానికి చెందిన బొమ్మరపు సత్తమ్మ అనారోగ్య కారణంగా ఇటీవల మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న తాజ్ పూర్ గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్ మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## సంస్థాన్ సర్పంచ్ వార్డు సభ్యులకు ప్రమాణ స్వీకార మహొత్సవ శుభాకాంక్షలు
## ::: స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్




యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం గ్రామపంచాయతీ సర్పంచ్ గా, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకార మహొత్సవ సందర్భంగా వారికి ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు. స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సంస్థాన్ నారాయణపూర్ గ్రామ అభివృద్ధి ప్రస్థానంలో సరికొత్త అధ్యాయం మొదలు కాబోతుందని అన్నారు. గ్రామ ప్రజలు మీపై ఉంచిన నమ్మకాన్ని గుండెల్లో పెట్టుకొని మన గ్రామ అభివృద్ధికి కంకణ బద్ధులై ముందడుగు వేయాలని గ్రామానికి సేవ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను నూతనంగా బాధ్యతలు చేపడుతున్న ఈ శుభ సందర్భంలో గ్రామ పాలకవర్గ సభ్యులకు మీకు ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు



## వైద్య శిబిరానికి విశేష స్పందన

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 21 .... శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. శ్రీ వెంకటేశ్వర భక్త సమాజం లో నిర్వహించిన వైద్య శిబిరం లో సత్య సాయి బాబా సేవ సమితి, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ సహకారం తో దాదాపు 250 మంది కి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించడమే కాకుండా కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాల అందచేశారు. ఉచితంగా వైద్యం, మందులు మరియు కంటి అద్దాలు అందించడంపై స్థానికంగా ఉన్న పేద ప్రజలు నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం నాచారం గౌరవ అధ్యక్షుడు సింగిరికొండ నరసింహ, అధ్యక్షుడు బండల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బొగ్గారపు రమేష్, కోశాధికారి ఎగిన భాస్కర్, ఉపాధ్యక్షుడు గౌరి శెట్టి నరేందర్, సలహాదారులు జూలూరి శ్రీనివాస్, ఏం.రమేష్, జాయింట్ సెక్రటరీ గుండా మహేశ్వమూర్తి,మీడియా కోఆర్డినేటర్ ఆకుతోటి హరిష్ ।, % కార్యవర్గ సభ్యులు, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ప్రేమ్ కుమార్, సాయి బాబా, శ్రీశైలం, డా. రాజేంద్ర ప్రసాద్, డా. ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు



## సాయి గుప్తా, సంతోష్ నివాసంలో ఘనంగా అయ్యప్ప పడిపూజ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 21 : సాయి గుప్త గురుస్వామి, సంతోష్ ల చిలకలగూడలోనీ నివాసంలో అయ్యప్ప అయ్యప్ప స్వామికి అభిషేకం, అయ్యప్ప పడిపూజ అంగరంగ వైభవంగానిర్వహించారు. రమేష్ గురుస్వామి ఆధ్వర్యంలో వారి బృందం అయ్యప్ప స్వాములు భజన పాటలు పడుతూ అయ్యప్ప పడిపూజలో పాల్గొన్నారు. పడి పూజకుఅయ్యప్ప భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి అయ్యప్ప భజనలు చేస్తూ తన్మయత్వం పొందారు. అన్నదాన ప్రభువు కుటుంబ సభ్యులు మంగమ్మ, రసజ్ఞ, కొండూరి లక్ష్మీనారాయణ గుప్తా గురుస్వామి, రమేష్ గురుస్వామి బృందం స్వాములు ఎల్.ఎల్.బి శ్రీను, రైల్వే శ్రీనివాస్, స్వరాజ్, చరణ్ గౌడ్, బాబా అశోక్,శ్రీను మామ, సింగం రవి, బుల్లెట్ భాస్కర్, మల్లికార్జున్, వీరప్ప, మదన్ చారి, మహేష్, గోపి, తరుణ్, లలిత్తో పాటు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హుజురాబాద్ మేజర్ కాలంలో వ్యక్తిపడి మృతి



మిర్యాలగూడ డిసెంబర్ 21:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం జంకుతండా దుర్గానగర్ కు చెందిన అన్నేపురి జానయ్య (58) వజీరాబాద్ మేజర్ కాల్వలో పడి చనిపోయినట్టు రూరల్ ఎస్ఐ లక్ష్మయ్యపి తెలిపారు. జానయ్య ఈ నెల 14న మధ్యాహ్నం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదనీ భార్య లక్ష్మమ్మపి ఫిర్యాదు చేయగా దర్యాప్తు చేపట్టామని తెలిపారు. జానయ్య కూతుళ్లు నల్గొండలో ఉన్నందున వారి వద్దకు వెళ్లి ఉన్నారని అనుకొని అతని గురించి వెతకకుండా ఉన్నారు, శనివారం వాళ్ళ కూతుళ్ళ వద్దకు రాలేదని తెలుసుకొని, ఆచూకీ గురించి పివెతుకుతుండగా అదే గ్రామానికి చెందిన మడపు రమణ అను బట్టలు ఉతికే మహిళ ఇచ్చిన సమాచారం మేరకు తన భర్త కాలువలో పడిపోయినాడని తెలుసుకుని వెళ్లగా ఆదివారం వజిరాబాద్ మేజర్ కాలువలో పడిపోయి చనిపోయినాడనీ, అతని మరణంపై ఎటువంటి అనుమానం లేదని దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసినట్టు తెలిపారు.





## ఘనంగా పవన్ ముదిరాజ్ పుట్టినరోజు వేడుకలు

వార్త మిర్రర్, మల్కాజిగిరి:మల్కాజిగిరి ప్రాంతానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు, వ్యాపారవేత్త పవన్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు మల్కాజిగిరి లో స్నేహితుల మధ్య ఘనంగా నిర్వహించారు. మొదట స్నేహితుల మధ్యలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ స్నేహితుల మధ్యలో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ వేడుకలలో బి కే యాదవ్ ఫౌండేషన్ చైర్మన్ బద్దుల మురళీ కృష్ణ యాదవ్, అంజి యాదవ్, అనంత్ యాదవ్, సూర్య ప్రకాష్, రాజేష్ చారి, అశోక్, నవీన్, పోగు నర్సింగ్, సెభాస్టియన్, ప్రకాష్, జోసెఫ్, బంటీ,సాయి, సన్నీ పాల్గొన్నారు.



### బిఆర్ఎస్ పార్టీ నుండి మాజీ ఎంపీటీసీ బింగి జంగయ్య బహిష్కరణ

### పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే బహిష్కరణ తప్పదు - బాత్క అశోక్

యాదవ్యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిభువనగిరి మండలం అనాజిపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నుండి మాజీ ఎంపీటీసీ బింగి జంగయ్య గౌడ్ ను బహిష్కరించారు, మొన్న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున బింగి జంగయ్యను పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. అనాజీ పూర్ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బాత్క అశోక్ యాదవ్ సందర్భంగా మాట్లాడుతూ పార్టీకి నష్టం కలిగించే ఎవరినైనా పార్టీ నుండి బహిష్కరిస్తామని హెచ్చరించారు, బిఆర్ఎస్ పార్టీలో ఉంటూ పార్టీ బలోపేతంకై కృషి చేయాలని తెలిపారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని తెలిపారు ఈ కార్యక్రమంలో అనాజిపూర్ గ్రామ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



### మార్కండేయ స్వామి దేవస్థానం

### నూతన కమిటీ ఎన్నిక అధ్యక్షుడిగా బడుగు జయప్రకాష్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 21చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ శివభక్త మార్కండేయ స్వామి దేవస్థానం నూతన కార్యవర్గం ఎన్నిక శనివారం రోజు నిర్వహించడం జరిగింది. దేవాలయ ధర్మకర్త సాహితీవేత్త శ్రీ బడుగు శ్రీరాములు ఎన్నికల అధికారిక వ్యవహరించగా దేవస్థానంలో నిర్వహించినటువంటి ప్రత్యక్ష ఎన్నికల్లో భాగంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ నూతన కమిటీలో అధ్యక్షుడిగా బడుగు జయప్రకాష్,ఉపాధ్యక్షులుగా నోముల రఘునాథ్,గోశిక బాలాజీ,ప్రధాన కార్యదర్శిగా గోశిక బాల నరసింహ,సహాయ కార్యదర్శిలుగా గోలి శ్రీనివాస్,గోశిక చంద్రకళ,సాంస్కృతిక కార్యదర్శిగా బడుగు క్రాంతి కుమార్, కోశాధికారిగా బడుగు సుజాత,కార్యవర్గ సభ్యులుగా బాల్యం అనిల్ కుమార్,గుర్రం సంతోష్ కుమార్,కర్నాటి జనార్ధన్ గార్లను ఎన్నికైనట్లు దేవస్థానం ఎన్నికల అధికారి ప్రకటించడం జరిగింది...



### సర్పంచ్ గా ఎన్నికైన ఉప్పల

### విజయలక్ష్మి -లింగస్వామి కి మిత్రుల ఘన సన్మానం

**గ్రామ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టు..**

**ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దు.!**

స్నేహ యూత్ (ఎస్.ఎస్.సి) 95-96 బ్యాచ్ సభ్యులుయాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిసంస్థాన్ నారాయణపురం నూతన సర్పంచిగా ఎన్నికైన ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి లను తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపిన, నారాయణపూర్ జడ్ పి హెచ్ ఎస్( ఎస్ ఎస్ సి) 95 -96 బ్యాచ్ స్నేహ యూత్ సభ్యులు, ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ గ్రామ ప్రజలు నీపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకొని గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో స్నేహ యూత్ సభ్యులు ఎండి హజార్, పెద్దగోని వెంకటేష్, పాక సతీష్ యాదవ్, శ్రీరామ్ సంతోష్, కుంభం శ్రీనివాస్ రెడ్డి, జక్కడి సుదర్శన్ రెడ్డి, ఎర్రోళ్ల భూపాల్, ఎండి జాంగిర్ షరీఫ్, బొడ్డు మల్లేష్ ,ఏపూరి సతీష్ ,బండ్ల మల్లేష్, కట్ట యాదయ్య తదితరులు పాల్గొన్నారు

# పేదకు గొప్పవరం సుంకిరెడ్డి ఉచిత కంటి వైద్య శిభిరం

**ముఖ్య అతిథులుగా హాజరైన**

**అభ్యుదయ భారత్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ సూదిని మనోహర్ రెడ్డి**

**జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించిన ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి**



కల్వకుర్తి డిసెంబర్ 21 వార్త మిర్రర్ ప్రతినిధి:-మాడుగుల మండల లోని శ్రీ వాసవి ఫంక్షన్ హాల్ లో నిర్విరామంగా తొమ్మిది రోజులపాటుకొనసాగనున్న ఉచిత కంటి వైద్య శిభిరం సేవలను ఉద్దేశించి సూదిని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ..నిరుపేదలకు ఉచితంగా కంటి వైద్య సేవలు అందించడంఅత్యంత అభినందనీయమని,ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చేస్తున్న ఈ సేవా కార్యక్రమాలుసమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని,ప్రత్యేకంగాగ్రామీణ ప్రాంత ప్రజలకుఖరీదైన వైద్యానికి దూరంగా ఉన్నవారికి ఎంతో ఉపయోగపడుతుందని,కంటి పరీక్షలతో పాటు, కంటి శుక్లాల ఆపరేషన్లు ఉచితంగా చేయనున్నారని,అలాగే అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు కూడా అందజేస్తున్నారని, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఇప్పటికే వెల్దండ, ఆమనగల్, కల్వకుర్తి మండలాలలో విజయవంతంగా ఉచిత కంటి వైద్య శిభిరాలు నిర్వహించి ఎంతోమంది



నిరుపేదలకు విజయవంతంగా కంటి చూపును అందించారని,మన మాడుగుల మండలంలో వారు నాల్గవ క్యాంప్ ను ఏర్పాటు చేయడం సంతోషకరమని,ప్రముఖ వైద్య నిపుణులు శంకర నేత్రాలయ చెన్నై వారిని మన ప్రాంతానికి తీసుకొచ్చిఉచితంగా కంటి ఆపరేషన్లు చేయిస్తున్న సుంకిరెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ...మొదటి రోజు శిబిరాన్ని దాదాపు 300 మందికి పైగా సందర్శించగా, 200 మందివరకు విజయవంతగా కంటి పరీక్షలు నిర్వహించామని,పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చికంటి పరీక్షలు చేయించుకుంటున్నారని,నిరుపేదలు,వృద్ధులు, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకావాలని తెలియజేశారు.ఈ కార్యక్రమం లోఅభ్యుదయ భారత్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ సూదిని మనోహర్ రెడ్డి తో పాటు,ఐక్యత ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి, మాడుగుల గ్రామ నూతన సర్పంచ్ ముధేంటి రజిత దేవయ్య గౌడ్, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య గౌడ్, తో పాటు ఐక్యత ఫౌండేషన్ మండల ఇంచార్జ్ జైపాల్ రెడ్డి, మరియు సబ్యులు నాగిళ్ళ శివ, ఎరుకలి శివ తదితరులు పాల్గొన్నారు.



### బాధితుల కుటుంబాలను గోలి పరామర్శ

### - తెలంగాణ ఫుడ్ కమీషన్ చైర్మెన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

కల్వకుర్తి డిసెంబర్ 21 వార్త మిర్రర్ ప్రతినిధి:- మండలం :-కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన కొత్తోల్ల బాలరాం,నకినమోని రాములు అనారోగ్యం తో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మెన్ గోలి శ్రీనివాస్ రెడ్డి వారి కుటుంబాలకు పరామర్శించి తక్షణ ఆర్థిక సహాయంగా రూ“ 5000 చొప్పున రెండు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఎవరు అధైర్య పడవద్దు అని అన్ని రకాలుగా అండగా ఉంటారని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమం లో మార్చల సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులులో పాల్గొన్నారు.



### తర్నికల్‌లో మహిళా సప్తశక్తి సంఘం కార్యక్రమం

కల్వకుర్తి డిసెంబర్ 21 వార్త మిర్రర్ ప్రతినిధి:- శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల మాతృభారతి ఆధ్వర్యంలో తర్నికల్ గ్రామంలో మహిళా సప్తశక్తి సంఘం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మహిళల పాత్ర, కుటుంబం మరియు సమాజంలో వారి బాధ్యతల పై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాధిక మహిళా శక్తి ప్రాముఖ్యతను తెలియజేశారు. ప్రధాన వక్తలుగా నిర్మల, సహస్ర , పాల్గొని భారతీయ జీవన విలువలు, సంస్కారం, ధర్మాచరణ పై స్ఫూర్తిదాయకమైన ప్రసంగాలు చేశారు.ఈ గ్రామానికి చెందిన ముగ్గురు విశిష్ట వ్యక్తులను ఘనంగా సన్మానించి, సమాజ సేవలో వారు చేసిన కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు, ఆచార్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



### వాణి ఇ టెక్నో స్కూల్ విద్యార్థులకు గణిత ప్రతిభ పరీక్ష

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 21జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ లో గల శ్రీ వాణి ఇ టెక్నో స్కూల్ నందు శ్రీనివాస రామానుజన్ జయంతి ని పురస్కరించుకొని అల్లీపూర్ లో ని 3 వ తరగతి నుండి 7 వ తరగతి విద్యార్థులకు గణిత ప్రతిభ పరీక్ష నిర్వహించడం జరిగింది. పరీక్ష లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఇట్టి కార్యక్రమం లో కరెస్పాండంట్ అత్తినేని శంకర్, స్కూల్ డైరెక్టర్ అత్తినేని భాగ్యలక్ష్మి, టీచర్స్ సునీత, ధరణి, వందన, స్వాతి, శ్వేత, ఉమా, నిత్య, విద్యార్థులు పాల్గొన్నారు.



### మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో నూతన సర్పంచ్ కి ఘన సన్మానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 21జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఆలూరు లో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ నల్లాల స్వామి, వార్డ్ సభ్యులు ఆకుల నర్సారెడ్డి, మహేష్, చంద్రశేఖర్, జీవరత్నం, రోజా, స్వాతి, రోజా, మిగతా వార్డు సభ్యులందరికి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సంఘం సభ్యులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.



### సిల్వర్ జూబ్లీ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 21చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో మల్లికార్జున హై స్కూల్ విద్యార్థులు పదవ తరగతి 1999-2000 బ్యాచ్ విద్యార్థులు సిల్వర్ జూబ్లీ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కళాశ్రీ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మల్లికార్జున హై స్కూల్ కరస్పాండెంట్ మారపల్లి మల్లారెడ్డి ప్రారంభ ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి పౌరులు అన్నట్లు మీరు 25 సంవత్సరాల కింద మా స్కూల్లో చదివి నేడు సమాజంలో వివిధ రంగాలలో ఉన్నతంగా సమాజానికి సేవ చేస్తున్నారని అన్నారు విద్యార్థులు అందరూ ఒకచోట చేరి తమ గత స్మృతులు 25 సంవత్సరాల కింద జరిగిన జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు అలాగే ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు ఈ కార్యక్రమంలో గురువులని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మారెడ్డి,అచ్చిరెడ్డి, మురళీధర్, యాదయ్య, విద్యార్థులు శ్రీనివాస్ చారి,విజయ వర్ధన్ రెడ్డి, భీష్మ అర్జున్ రెడ్డి,విజయ్, మల్లికార్జున్,షకీల్,లావణ్య, రాధిక,రాణి, నిషిత,పద్మజ,అనిత, స్వామి, విజయ్,చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు



### శ్రీ సోమనాథ క్షేత్రంలో ప్రపంచ యోగా దినోత్సవం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 21 చౌటుప్పల్ మండల కేంద్రంలోని శ్రీ సోమనాథ క్షేత్రంలో ఆదివారం రోజున ప్రపంచ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. శ్రీ సోమనాథ మహర్షి విగ్రహానికి పూజలు నిర్వహించారు.ఆ మహర్షి ప్రవేశపెట్టిన మనోయోగ సాధన,కృతి శక్తి ప్రయోగం ప్రయోగాత్మకంగా ఆచరించారు.మనోయోగ సాధన శిక్షకులు బడుగు నరసింహ,మండలోజు సుభాష్ చారి ఆధ్వర్యంలో మనోయోగ సాధన చేయించారు. మనోయోగ నిత్యం సాధన చేసినట్లయితే శారీరక ఆరోగ్యం,మానసిక వికాసం లభిస్తుందని వారు తెలిపారు. ఈ సోమనాథ క్షేత్రంలో ప్రతిరోజు ఉదయం సాయంత్రం మనోయోగ సాధన ప్రకృతి శక్తి ప్రయోగంలో శిక్షణ ఇస్తున్నట్టు వెల్లడించారు. కార్యక్రమంలో శ్రీ సోమనాథ క్షేత్రం గౌరవాధ్యక్షుడు అప్పిడి రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గట్టు ప్రభాకర్, సహాయ కార్యదర్శి సిహెచ్ రవీందర్, కోశాధికారి ఊర కృష్ణమూర్తి, డాక్టర్ వేముల నరసింహ తదితరులు పాల్గొన్నారు..



## నూతనంగా ఎన్నికైన సర్పంచికి ఘన సన్మానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 21జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన ఎంబారి గౌతమి-వెంకటేష్ మొన్న జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గ్రామ సర్పంచిగా గెలుపొందారు. అలాగే రాయికల్ మండల సర్పంచుల ఫోరం సంయుక్త కార్యదర్శిగా ఎన్నికైన ఎంబారి గౌతమి కి శుభాకాంక్షలు తెలియజేస్తూ, అల్లీపూర్ జెడ్పిహెచ్ఎస్ 2000 బ్యాచ్ మిత్రులు వారికి జ్ఞాపిక, శాలువాతో ఘనమైన సత్కారాన్ని అందించారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని వారు కోరారు. ఈ సందర్భంగా గౌతమి మాట్లాడుతూ అల్లీపూర్ గ్రామ సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంబారి వెంకటేష్ చిన్ననాటి మిత్రులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ..

**చౌటుప్పల్ డివిజన్ ఆర్డిఓ వెల్మ శేఖర్ రెడ్డి స్వామి**



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ప్రతినిధి 21 శ్రీ సత్య దేవా సహిత అయ్యప్ప దేవాలయం చౌటుప్పల్ శ్రీ అయ్యప్ప స్వామి దీక్షలో ఉన్న వెల్మ శేఖర్ రెడ్డి స్వామి చౌటుప్పల డివిజనల్ రెవెన్యూ అధికారి ఆలయంలో శ్రీ అయ్యప్ప స్వామి వారి మహా పడిపూజ కార్యక్రమాన్ని గురుస్వామి బొబ్బిళ్ల మురళి గురుస్వామి కరకమలములచే నిర్వహించారు,హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామికి పంచామృత అభిషకాలు దేవాలయ మహాపడి మెట్లకు పడి వెలిగించి ఘనంగా నిర్వహించనారు. ఈ సందర్భంగా మురళీ గురుస్వామి మాట్లాడుతూ ఉన్నత పదవిలో ఉండి అయ్యప్ప దీక్షలో నేను అనే పదాన్ని వీడి ఏ అరమరికలు లేకుండా సాదాసీదా అయ్యప్ప భక్తుడిగా ఈ యొక్క కార్యక్రమంలో లీనమై భక్తి భావంతో రెవెన్యూ డివిజనల్ అధికారి అయినా వేల్మ శేఖర్ రెడ్డి స్వామి అత్యంత భక్తి నిష్టలతో ఈ యొక్క పూజ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. అయ్యప్ప తత్వం ఎంత పెద్ద పదవిలో ఉన్న అందరితో సమానంగా అందరిలో నేనుగా ఉండాలని అయ్యప్ప తత్వం నేర్పుతుంది దీనికి నిదర్శనమే ఆర్డిఓ శేఖర్ రెడ్డి స్వామి.ఈ సందర్భంగా మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించుకున్న



ఆర్డీవో కన్నుల పండుగ గా నిర్వహించడానికి సహకరించిన దేవాలయ కమిటీ గురుస్వామి అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. దేవాలయంలో పూజ చేయడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు ఆర్డీవో శేఖర్ రెడ్డి అయ్యప్ప దీక్ష తీసుకోవడం ఇది రెండవసారి అయ్యప్ప మాల వేసుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని తెలియజేశారు కార్యక్రమంలో చౌటుప్పల్ తహసిల్దార్ మీరాబాయి సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురుస్వామి,తూర్పాటి శంకర్ గురుస్వామి,ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామి,గురుస్వాములు కంచరకుంట్ల వెంకట్ రెడ్డి, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి,ఉప్పు ఆంజనేయులు, అంతటి రాము గౌడ్,వెలుగుబెల్లి అనిల్ కుమార్, పెద్ద గోని రమేష్ గౌడ్,బోరేం రాజశేఖర్ రెడ్డి,గుత్తికొండ సుధీర్,మోపర్తి దేగేశ్వరరావు, బోరేం కిలారి,రమణ, సుక్క సుదర్శన్,బోడిగె బాలకృష్ణ గౌడ్,బాలగోని మల్లేశం గౌడ్, పల్సం రాజేష్ గౌడ్, బోరేం శ్రవణ్ కుమార్ రెడ్డి, బొడ్డు రాజేందర్ గౌడ్, చోల్లేటి పాండురంగ చారి,జిట్ట శివకృష్ణ,మాదాని సంపత్ కుమార్,దోర్నాల పాండు, దొడ్డి అఖిల్,ఆనుమరాజు రాజశేఖర్,ఉప్పునూతల గణేష్,ఎస్ఆర్సి తేజస్వార్,ఉప్పు దుర్గాసాయి, ఇమ్మడి ఈశ్వర్, సింగిరికొండ మనీష్,అప్పడి శ్రీను, మంద విజయ్ రెడ్డి, అప్పడి రమణ, తదితరులు పాల్గొన్నారు...

# లోక్ అదాలత్ లో కేసులను పరిష్కరించుకుని ప్రశాంతత పొందాలి

మిర్యాలగూడ డిసెంబర్ 21:-

(వార్త మిర్రర్) చిన్న చిన్న కేసులను లోక్ అదాలత్ లో పరిష్కరించుకుని సత్వరం ప్రశాంతత పొందాలని మిర్యాలగూడ ఐదో అదనపు జిల్లా జడ్జి కెవి.చంద్రశేఖరరావు అన్నారు. ఆదివారం స్థానిక కోర్టు సముదాయంలో జరిగిన జాతీయ లోక్ అదాలత్ ప్రారంభ కార్యక్రమంలో రోడ్డు ప్రమాద బాధిత కుటుంబానికి రూ.5లక్షల చెక్ అందజేసిన సందర్భంగా కోర్టులో ప్రమాద బాధితులు రూ.15 లక్షలు చెల్లించాలని 2022లో కేసు వేశారని, సంవత్సరాలు పట్టిందని, నేడు భీమా కంపెనీతో రాజీమార్గం లోక్ అదాలత్ లో 5లక్షల రూపాయలు పొంద గలిగారని ఆయన అన్నారు. చెక్ బౌన్స్, రోడ్డు ప్రమాదాలు భార్య భర్తల తగాదాల కేసులు పెండింగ్ పెట్టకుండా సత్వరం పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. కేసుల పరిష్కారమే లక్ష్యంగా పట్టుకు పోకుండా మెట్టు దిగి, మధ్య వర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. లోక్ అదాలత్ లో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పవన్ కుమార్, ఒకటో అదనపు జూనియర్ సివిల్ జడ్జి లావణ్య రాణి, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి అరుణ్ తేజ్,



బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నేతి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి అలుగుబెల్లి భూపతిరెడ్డి, గేమ్స్ కార్యదర్శి కొంక వెంకన్నలు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆల్ పెన్షనర్స్ , రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా మూడవ సభలు

**కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లపై నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుంది**

**మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి**

**పిఎఫ్ఆర్డిఏ చట్టాన్ని రద్దు చేయాలి**

**మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి**

మిర్యాలగూడ డిసెంబర్ 21:-( వార్త మిర్రర్) రిటైరయ్యే ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెన్షన్ లబ్ధి అందించడంలో పాలకులు విఫలమయ్యారని ముఖ్యఅతిథి మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆరోపించారు. ఆదివారం స్థానిక ఎస్ఆర్ ఫంక్షన్ హాలులో జరిగిన తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ నల్లగొండ జిల్లా మూడో సభలో ఆయన మాట్లాడుతూ పెన్షన్ తప్ప ఇతర లబ్ధి 20 నుండి 50లక్షల వరకు వచ్చే లబ్ధి ఇవ్వడంలో విఫలమయ్యారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లపై నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందని కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని సామాజిక బాధ్యతగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాడి తమ హక్కులను సాధించుకోవాలని రాజ్యాంగం ప్రకారం పాలకులు నడుచుకోవడం లేదని పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ నైతిక విలువలను పాటించకపోవడం వల్ల సమాజంలో అభివృద్ధి పుట్టుబడిందని ఇటీవల కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలరాస్తూ వాటి స్థానంలో 4 లేబర్ కోడ్ లను ప్రవేశపెట్టి 8 గంట నుండి 12 గంటలకు మార్చడం కార్మికులను బలహీన పరుస్తున్నది గ్రామీణ ఉపాధి పథకం పేరులో గాంధీ పేరును తీసివేసి అందులో అనేక మార్పులు చేసి పేద ప్రజలకు అన్యాయం చేసిందన్నారు.మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ పిఎఫ్ఆర్డిఏ చట్టాన్ని రద్దు చేయాలని కేంద్ర ఉద్యోగులకు వర్తింపజేసిన పెన్షన్ వాలిడేషన్ చట్టాన్ని రద్దు చేయాలన్నారు ఉచిత పథకాల వల్ల ప్రయోజనం లేదని వాటి స్థానంలో ఉత్పాదక శక్తిని పెంచే పథకాలను ప్రవేశపెట్టి నిరుద్యోగ సమస్యను తీర్చాలని టాప్రా సంఘం అభ్యుదయ పెన్షనర్ల సంఘంగా ఎదగాలని, ప్రజల నుంచి ఒత్తిడి పెరిగినప్పుడే ప్రభుత్వం కార్పొరేట్ వైద్యాన్ని ప్రోత్సహించడం ఆపుతుందన్నారు.ప్రభుత్వ రంగ సంస్థల కార్మిక నాయకులు ఎం.జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం పెన్షనర్ల ప్రయోజనాలు వారి హక్కులపై దాడి చేస్తుందని అతి తక్కువ ఈపీఎస్ పెన్షన్ రూ.1000 అంతకు తక్కువ పొందుతున్న వారు 38 లక్షల మంది ఉన్నారని వారికి కనీస పెన్షన్ పెంచకపోగా వారికున్న అనేక ప్రయోజనాలపై చట్ట సవరణల పేరుతో రద్దు చేస్తున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వం పెన్షన్ నిధులను షేర్ మార్కెట్ లో పెన్షనర్ల కొరకు కాక కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసం పనిచేస్తుందని ఇది అన్యాయమని దీనిని ఎదిరించి ఉద్యమాలను ప్రజా ఉద్యమాలుగా మార్చాలని ప్రభుత్వ ఉద్యోగుల పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయకపోగా ప్రస్తుతం పెన్షనర్లు పొందుతున్న అనేక ప్రయోజనాలపై వివిధ చట్టాల పేరుతో దాడి చేస్తుందని దీనితో డిఎస్ నకారా కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఉల్లంఘించినట్లవుతుందని పె న్షన్ హక్కు



కాదు పెన్షన్ కొనుక్కోవాలని సందేశాన్ని ఇవ్వడం కేంద్ర ప్రభుత్వ విధానం సరికాదన్నారు ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పోతుల నారాయణరెడ్డి మాట్లాడుతూ పెన్షన్ కార్పస్ ఫండ్ లో 8 లక్షల 88 వేల కోట్లు జమ కాగా దాని పై వడ్డీ 58 లక్షల కోట్లు ఈపీఎస్ పెన్షన్ రూపంగా చెల్లిస్తున్నది రూ.23 వేల కోట్లు అని మిగతా రూ.35వేల కోట్లు ప్రభుత్వ ఖజానాలో జమ అయిన పెన్షనర్లకు ఎలాంటి లాభం జరగలేదని తెలంగాణలో 4 లక్షల 25వేల ఉన్నారని అందులో 83 వేల మందికి హైయ్యర్ పెన్షన్ ఇస్తున్నారని 3.42 లక్షల మందికి కనీస పెన్షన్ రూ.9000 చెల్లించాలని సంవత్సరానికి రూ.20,000 కోట్లు బడ్జెట్లో కేటాయిస్తే కనీస పెన్షన్ ఇవ్వవచ్చున్నారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి మాట్లాడుతూ పెన్షనర్లకు 5 డిఏలు పెండింగ్ లో పెట్టి ఆర్థిక ఇబ్బందులకు గురి చేసిందని రెండవ పిఆర్సినివడంలో నిర్లక్ష్యం వహించడం సరికాదని, 2024 మార్చి తర్వాత ఉద్యోగులకు పెన్షనరి బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని హెల్త్ కార్డులపై కార్పొరేట్ హాస్పిటల్లో నగదు రహిత వైద్యాన్ని అందించాలని, జిపిఎఫ్, లీవ్ ఎన్కాష్మెంట్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెన్షనర్ల సమస్యలు ఏమైనా నేరుగా తనను కలిసి పరిష్కరించుకోవాలని అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ కడారు ప్రేమ్ చంద్ అన్నారు. పెన్షనర్లు గౌరవనీయులని వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని, అయితే సాంకేతిక ఇబ్బందుల వల్ల అపుడప్పుడు ఆలస్యమవుతుందని అపోహలకు గురి కావద్దని ఆయన అన్నారు. సభలో మిర్యాలగూడ ఎస్టీఓ ప్రమీల, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి కాంపల్లి రాఫెల్, టాప్రా జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాంసుందర్, జిల్లా కోశాధికారి అబ్దుల్ ఖాదర్, రాష్ట్ర కమిటీ సభ్యులు వాడపల్లి రమేష్, సంఘం సీనియర్ నాయకులు యానాల కృష్ణారెడ్డి, కుంభం సత్తిరెడ్డి, జి.సత్యనారాయణ, ఎల్.మాధవరెడ్డి ,వి. ప్రకాశరావు పి.రామావతారం శంకర్రెడ్డి, అలుగుబెల్లి శ్రీనివాసరెడ్డి, నారాయణ, చాపల అంజిరెడ్డి , పట్టేటి కృష్ణయ్య, పి.సత్యనారాయణరావు, పులి కృష్ణమూర్తి, పి.రమణా రెడ్డి, కుకుడాల గోవర్ధన్ పాల్గొన్నారు.

# 1 కోటి 25 లక్షలతో టాకా రోడ్డు వెడల్పు పనులు.. కాలినడకన సందర్శించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



మిర్యాలగూడ డిసెంబర్ 21:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోని ప్రధాన రహదారి ఐన టాకా రోడ్డు చిన్నదిగా ఉండడంతో ట్రాఫిక్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ పట్టణ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా 1 కోటి 25 లక్షలతో టాకా రోడ్డు వెడల్పు పనులకు మంజూరు చేయించారు. శనివారం పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులతో కలిసి కాలినడకన వెళ్లి రోడ్డు సందర్శించి స్థానిక ప్రజలు, చిరువ్యాపారులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా



మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ మాట్లాడుతూ గత కొద్దిరోజుల క్రితం మిర్యాలగూడ పట్టణంలోని 74 కోట్లతో నిర్వహిస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే బిఎల్ఆర్ సహకారంతో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి శంకుస్థాపన చేస్తారన్నారు. అందులో భాగంగా 1 కోటి 25 లక్షలతో టాకా రోడ్డు వెడల్పు పనులకు మంజూరు చేశారన్నారు. నామ్స్ ప్రకారం అతిత్వరలో మార్కింగ్ చేసి పనులు పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్రెడ్డి , చిలుకూరి బాలు, పొదిల శ్రీనివాస్, పొదిల వెంకన్న, బలుగూరి శ్రీనివాస్, లక్ష్మణ్ ఇతర కాంగ్రెస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



# ఇటిక్యాల గౌడ సంఘం నూతన కార్యవర్గశీ ఎన్నిక

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 21జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో గౌడ సంఘం భవనములో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. అధ్యక్షులుగా జవ్వాజి నర్సాగౌడ్, ఉపాధ్యక్షులుగా అనుపురం సత్యనారాయణ గౌడ్, కోశాధికారిగా నేరెళ్ల గంగాధర్ గౌడ్, కార్యవర్గ సభ్యులుగా పోతవేని రాజేశం గౌడ్, అనుపురం పెద్ద లింబాద్రిగౌడ్, మంత్రి అరవింద్ గౌడ్ లను ఎన్నుకున్నారు.. ఈ సందర్భంగా అధ్యక్షులు నరస గౌడ్ మాట్లాడుతూ గౌడ సంఘ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని, ప్రతి ఒక సభ్యులు కలిసిమెలిసి ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ సభ్యులు, పెద్దలు, కౌండిన్య యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# శిల్పారామం లో అల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళ....

మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్ లో నీ శిల్పారామం లో నిర్వహిస్తున్న అల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళ ఉత్సవానికి ఆదివారం మినిస్టర్ అఫ్ టెక్స్టైల్స్ , అగ్రికల్చర్ ,మార్కెటింగ్ , కోఆపరేషన్ తెలంగాణ ప్రభుత్వం మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు శిల్పారామం కి విచ్చేసి డప్పు వాయించి "అల్ ఇండియా క్రాఫ్ట్ మేళ" ను ప్రారంభించారు. శిల్పారామం స్పెషల్ ఆఫీసర్ శ్రీ కిషన్ రావు , వీవర్ సర్వీస్ సెంటర్ హెడ్ అరుణ్ కుమార్ కూడా పాల్గొన్నారు. మేళ కొరకు ఏర్పాటు చేసిన చేనేత కళాకారుల స్టాల్స్ ను కలియతిరిగి చూసారు. వారితో మాట్లాడారు. జ్యోతి ప్రజ్వలన చేసి కళాకారుల నృత్య ప్రదర్శన తిలకించారు. హైదరాబాద్ అస్సాం అసోసియేషన్ వారి సంగీతం, బిహు నృత్యాలు , హ్యాంగ్ కాంగ్ నుండి విచ్చేసిన ఆంధ్రనాట్యం కళాకారులూ శ్రీ సంజయ్ వాడపల్లి బృందం ఆగమ నర్తనం, కుంభహారతి, పుష్పాంజలి, శివ కైవారం,ఆధ్యాత్మ రామాయణ కీర్తన, సీత స్వయంవరం, నవజనార్ధన పారిజాతమ్ అంశాలను ప్రదర్శించి మెప్పించారు. వరంగల్ నుండి విచ్చేసిన కళాకారులూ శ్రీ శంకరాధిత్య మరియు వేదశ్రీ గారి కర్ణాటక గాత్ర కచేరి అలరించింది.



# పాడ్యమి పర్వదినం పురస్కరించు కొని ప్రత్యేక పల్లకి సేవ..

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 21 ఆదివారం భానువాసరే పుష్యమాసం శుక్ల పక్షం పాడ్యమి పర్వదినం సందర్భంగా జగిత్యాల పట్టణం లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో అంగరంగ వైభవంగా ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగింది. సూర్య భగవానుని విశిష్టత : ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినం. ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవున్ని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. తదియ పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. తదనంతరం అమ్మత నిర్గుండి కశాయం ఉచిత వితరణ చేయడం జరిగినది. అనంతరం సూర్య భగవానునికి భక్తులు ముడుపులు కట్టారు. ఇట్టి కార్యక్రమములో ఫౌండర్ అండ్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, భారతాల రాజ సాగర్, వడ్లగట్ట గోపి -స్వాతి, పెద్ది శ్రీనివాస్, వేముల రాజేష్, బీరెల్లి సత్యనారాయణ, సుధాకర్, సత్యనారాయణ, ఎలిమిళ్ల సత్యనారాయణ, గుండ శ్రీనివాస్, రఘు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# మృతుడు కొమ్ము ముత్తయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన కొట్టాల సర్పంచ్ కల్లెట్ల లింగయ్య సాగర్, వార్డు సభ్యులు ప్రవీణ్సాగర్

నల్లగొండ వార్త మిర్రర్ ప్రతినిధిగట్టుప్పల్ మండలం కొట్టాల గ్రామపంచాయతీ లోని కొమ్ము ముత్తయ్య అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న కొట్టాల సర్పంచ్ కల్లెట్ల లింగయ్య సాగర్, కొలుగూరి ప్రవీణ్ సాగర్ మృతుడి కొమ్ము ముత్తయ్య కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కొలుగూరి ప్రవీణ్ సాగర్, మాజీ జడ్పిటిసి మెంత యాదయ్య, గంట శ్రీనివాస్, నాగయ్య, శివాజీ ,యాదయ్య, ముత్తయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## కన్నుల పండుగగా శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ.

.శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం లో నీ శ్రీరామ్ నగర్ బీ బ్లాక్ కు చెందిన అయ్యావార్ సతీష్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని గురుస్వామి అయ్యావార్ సతీష్ గురు స్వామి నిర్వహించారు,హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామికి పంచామృత అభిషకాలు దేవాలయ మహాపడి మెట్లకు పడి వెలిగించి ఘనంగా నిర్వహించనారు. ఈ సందర్భంగా స్వామి లు మాట్లాడుతూ అయ్యప్ప భక్తుడిగా ఈ యొక్క కార్యక్రమంలో లీనమై భక్తి భావంతో అత్యంత భక్తి నిష్టలతో ఈ యొక్క పూజ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు .ఈ వెంకటేశ్ గురు స్వామి,రవి కన్నె స్వామి,సాయి స్వామి,అఖిలేష్ స్వామి,రవి స్వామి, రాము స్వామి తదితరులు పాల్గొన్నారు...




## ఘనంగా మియాపూర్ డివిజన్ లో సెమిక్రిస్మస్ వేడుకలు..పాల్గొన్న సీనియర్ నాయకులు మొవ్వ సత్యనారాయణ, డి ఎస్ ఆర్ కె ప్రసాద్ లు

మియాపూర్ వార్త మిర్రర్ : చిట్టిబొమ్మాస్ ఫ్యామిలీ ఆహ్వానం మేరకు మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ లో క్రిస్మస్ సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం కు అతిథులు గా సీనియర్ నాయకులు మొవ్వ సత్యనారాయణ తో పాటు ప్రసాద్స్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ పాల్గొని కేక్ కట్ చేసి, క్రిస్మస్ వేడుకలలో పాల్గొనటం జరిగింది. యేసు క్రీస్తు చూపిన బాటలో ప్రజలు ప్రేమ, దయా, కరుణా, మరియు క్షమా గుణాలు కలిగి తోటి వారి కి మేలు చేసేలా క్రియలు ఉండాలని అన్నారు. సమస్త క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ పర్వ దిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగాధర్ ,ప్రశాంత్,సత్యనారాయణ, బాబ్జి, ఎం.ఆర్.కె.చౌదరి, గిరి, వినోద్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.



## సంస్థాన్ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ని సన్మానించిన సంగిశెట్టి భవాని ధనుంజయ్

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 20 : ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలోనే 3,029 అత్యధిక మెజారిటీలో ఒకటిగా నిలిచి ఘన విజయం సాధించి సంస్థాన్ నారాయణపూర్ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి నీ ఆదివారం వారి నివాసంలో సంగిశెట్టి భవాని ధనుంజయ్ కలిసి శాలువాతో ఘనంగా సన్మానించిన అభినందనలు తెలిపారు



## సామాజిక సేవా కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ ముందు వరుసలో ఉంటుంది ..ఆదం సంతోష్ కుమార్

సికింద్రాబాద్, డిసెంబర్ 21 వార్త మిర్రర్ ... సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా సికింద్రాబాద్ నియోజకవర్గంలో విస్తృతం చేయనున్నట్లు నియోజకవర్గ ఇన్చార్జి ఆదం సంతోష్ కుమార్ పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యమే ప్రథమ లక్ష్యంగా అపోలో హాస్పిటల్స్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్ ను సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని లాలాపేట్ శాంతి నగర్‌లోని ఆర్య నగర్ కమ్యూనిటీ హాల్‌లో సికింద్రాబాద్ మాజీ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిషోర్ యాదవ్, తార్నాక డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిరుద్ ఆధ్వర్యంలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ఈ ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరంలో స్థానిక ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు, నిపుణుల వైద్యుల సలహాలు, ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.బీపీ, రాండమ్ బ్లడ్ షుగర్ టెస్ట్, కొలెస్ట్రాల్ టెస్ట్, జనరల్ ఫిజిషియన్ కన్సల్టేషన్, దంత వైద్య పరీక్ష, కంటి పరీక్ష, ఆడియోమెట్రీ టెస్ట్, డెర్మటాలజీ అండ్ కాస్మెటాలజీ సలహాలు, అలాగే వైద్యుల సూచన మేరకు ఈసీజీ వంటి పరీక్షలు నిర్వహించారు.ఈ శిబిరంలో పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొని వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంటెస్టెడ్ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జ్ అదం సంతోష్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో అవసరమని, ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన మాజీ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కిషోర్ యాదవ్, తార్నాక యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అనిరుధ్ మాట్లాడుతూ,“ఆరోగ్యంగా ఉంటేనే సమాజం బలంగా ఉంటుంది. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే మా లక్ష్యం” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ బ్రహ్మజీ, నాయకులు జీడీ.అమర్నాథ్ గౌడ్, ఎల్.ఎల్.బి శ్రీనివాస్,అమీర్, కోటి, కుమార్ వంశ రాజ్,అంజి గౌడ్,సతీష్,చింటూ తోపాటు పలువురు పాల్గొన్నారు.

# రాయికల్ లోని శ్రీ అయ్యప్ప దేవాలయంలో మంగళవారం రోజున మహా పడిపూజ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 21జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో ఇటిక్యాల వాస్తవ్యులు స్వర్గీయ చెన్నమనేని కృష్ణారావు నివేదిత దంపతులచే నిర్మించబడిన అభినవ శబరిమలై న శ్రీ అయ్యప్ప దేవాలయంలో మంగళవారం రోజున మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సాయప్ప ట్రస్ట్ వైస్ చైర్మన్ చెన్నమనేని హిమవంతరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 23 మంగళవారం ఉదయం బ్రహ్మశ్రీ ఉన్ని కృష్ణన్ నంబూతిరి, పండితులు సత్యనారాయణ శర్మ, సాయి సుధీర్ బృందం చేతుల మీదుగా గణపతి హోమం, అయ్యప్ప దీక్ష పరులచే లక్ష పుష్పార్చన, మాతలచే కుంకుమ పూజలు, అనంతరం భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, సాయంత్రం ఏడు గంటలకు మహా పడిపూజ సాయప్ప ట్రస్ట్ అధినేత చిన్నమనేని నివేదిత చేతుల మీదుగా ఘనంగా నిర్వహిస్తామని, భక్తులందరూ పాల్గొని హరిహర పుత్రుని కృపకు పాత్రులు కాగలరని, ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, రమేష్, మహిపాల్ రెడ్డి, అనుపురం చిన్న లింబాద్రిగౌడ్, కొల్లూరు వేణు, ఇటిక్యాల సర్పంచ్ నీరటి శ్రీనివాస్, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# ఈ బిజి గ్రూప్ టాలీవుడ్ ప్రో లీగ్ (టి పి ఎల్) ప్రారంభం..






శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : తెలుగు సినిమా పరిశ్రమ తరపున ప్రముఖ నిర్మాత దిల్ రాజు ల్యాండ్‌మార్క్ క్రికెట్ లీగ్‌ను ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి లెజెండరీ క్రికెటర్లు కపిల్ దేవ్, వీరేంద్ర సెహ్వాగ్ మరియు సురేష్ రైనా హాజరయ్యారు. జట్ల, ఫ్రాంచైజ్ ఆధారిత లీగ్‌గా ప్రణాళిక చేయబడింది, ఏటా రెండు సీజన్‌లతో ప్రముఖులు ఆటగాళ్లుగా, ప్రముఖ నిర్మాతలు జట్టు యజమానులుగాలీగ్‌లో కొంత భాగం తెలుగు సినిమా పరిశ్రమ కోసం సంక్షేమ కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడానికి నిధులుసమకూరుస్తుంది.హైదరాబాద్, 21 డిసెంబర్ 2025 వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతీయ సమ్మేళనం అయిన ఈ బి జి గ్రూప్, ఆదివారం రోజు తెలుగు చలనచిత్ర పరిశ్రమ కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన ప్రీమియం క్రికెట్ మరియు వినోద లీగ్ అయిన టాలీవుడ్ ప్రో లీగ్ ని ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ లీగ్‌ను హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ లో ప్రముఖ చిత్ర నిర్మాత దిల్ రాజు లాంఛనంగా ఆవిష్కరించారు, ఆయన టాలీవుడ్ ప్రోలీగ్ గౌరవ ఛైర్మన్‌గా కూడా వ్యవహరిస్తారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్మాణాత్మకమైన మరియు వృత్తిపరంగా నిర్వహించబడే లీగ్ ఫార్మాట్‌లో సినిమా మరియు క్రికెట్‌ను ఒకే వేదికపైకి తీసుకువచ్చింది. దిగ్గజ భారత క్రికెటర్లు కపిల్ దేవ్, వీరేంద్ర సెహ్వాగ్ , సురేష్ రైనా, హీరోయిన్ రాశి ఖన్నా, సోను సుథ్, మ్యూజిక్ డైరెక్టర్ థమన్, కూడా ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగాహాజరయ్యారు, ఈ చొరవకు తమ మద్దతును అందించారు. ఈ వేడుకలో సినీ ప్రముఖులు డినో మోరియా, ఆశిష్ విద్యార్థి , మురళీశర్మ, ,పాల్గొన్నారు.టాలీవుడ్ ప్రో లీగ్ ఆరు జట్లతో కూడిన ఫ్రాంచైజ్ ఆధారిత లీగ్‌గా ప్రణాళిక చేయబడింది, ఇది సంవత్సరానికి రెండు సీజన్‌లతో పోటీ క్రికెట్‌ను అభిమానుల మండలాలు, సంగీతం, కమ్యూనిటీ నిశ్చితార్థం మరియు అధిక నాణ్యత డిజిటల్ కంటెంట్‌తో కలుపుతుంది. సెలబ్రిటీలను ఆటగాళ్లుగా మరియు ప్రముఖ నిర్మాతలను జట్టు యజమానులుగా కలిగి ఉన్న టి పి ఎల్ బలమైన జాతీయ దృశ్యమానతతో మార్క్యూ స్పోర్ట్స్ఎంటర్‌టైన్‌మెంట్ ఆస్తిగా పరిణామం చెందాలని ఊహించబడింది. దాని సామాజిక నిబద్ధతను బలోపేతం చేస్తూ, లీగ్ ఆదాయంలో కొంత భాగాన్ని చలనచిత్ర సోదరుల సంక్షేమ కార్యక్రమాలకుమళ్ళించబడుతుంది.టాలీవుడ్ ప్రోలీగ్ ఛైర్మన్ దిల్ రాజు మాట్లాడుతూ టి పి ఎల్ అనేది మన పరిశ్రమను ఒక ఉమ్మడి వేదికపైకి తీసుకువచ్చే ఒక అర్థవంతమైన చొరవ. ఇది సినిమాకు ప్రతి సహకారిని జరుపుకుంటుంది, తెలుగు సినిమా సోదరభావంలో గర్వం ఐక్యతను సృష్టిస్తుంది. క్రీడ, సంస్కృతి మరియు ఉద్దేశ్యాన్ని మిళితం చేసే లీగ్‌తో అనుబంధం కలిగి ఉండటం నాకు గౌరవంగా ఉంది అని బలమైన పాలన, వృత్తి నైపుణ్యం, సమగ్రతతో రూపొందించబడిన టాలీవుడ్ ప్రో లీగ్, భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న క్రీడా-వినోద పర్యావరణ వ్యవస్థలో కొత్త బెంచ్‌మార్క్‌ను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది, ఇక్కడ సినిమా క్రికెట్‌ను కలుస్తుంది. టాలీవుడ్ ప్రోలీగ్ గురించి టాలీవుడ్ ప్రోలీగ్ అనేది క్రీడ, సంస్కృతి, సమాజం ద్వారా తెలుగు చిత్ర పరిశ్రమను ఏకం చేయడానికి ఉద్దేశించిన ప్రీమియం క్రికెట్ లీగ్. ఐక్యత, గౌరవం, దీర్ఘకాలిక దృక్పథం సూత్రాలపై నిర్మించబడిన టి పి ఎల్, అధిక శక్తితో కూడిన, వృత్తిపరంగా నిర్వహించబడే అభిమానుల అనుభవాన్ని అందిస్తూ సినిమా యొక్క ప్రతి క్రాఫ్ట్‌ను జరుపుకుంటుంది అని ఈ మ్యాచ్ ఉప్పల్ స్టేడియంలో జరగనుందని టి పి ఎల్ ప్రోలీగ్ ఫౌండర్ వంశీ తెలిపారు.

# వైభవంగా ఆరో రోజు ధనుర్మాస ఉత్సవముల

ఎమిర్యాలగూడ , డిసెంబర్ 21:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ గీతా మందిర్ శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ కృష్ణ దేవాలయం భగవద్గీత మందిరంలో ధనుర్మాస వ్రత పూజలు వైభవంగా జరుగుతున్నాయి. ప్రతిరోజు తెల్లవారుజాము నుంచి తిరుప్పావై వ్రతం జరుగును. ఉదయం శ్రీ సుదర్శన హోమం, శ్రీ పాంచరాత్ర ఆగమోక్త విధానంగా వైభవంగా వైదిక బృందం అధ్వర్యంలో నిర్వహించారు. శ్రీమాన్ ఠంయ్యాల ఫణికుమారాచార్యులుచే తిరుప్పావై పాశురముల గురించి చాలా విశేష అర్థవివరణలతో ప్రవచనము చేశారు. అందులో భాగంగా ఆదివారం శ్రీ శ్రి శ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి ఆలయాన్ని సందర్శించినారు. కాగా ఆలయ చైర్మన్ బండరు కుశలయ్య, ప్రసాద్, గోళ్ళవేణు మొదలైన ఆలయ కమిటీవారు శ్రీ దేవనాథ రామానుజ జీయర్ స్వామివారికి మంగళవాద్యములతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. మహిళలు మంగళహారతులు కోలాటంతో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. శ్రీ జీయర్ స్వామి వారు శ్రీ గోదాదేవి ఆచరించి చూపించిన ఈ తిరుప్పావై వ్రతాన్ని ఆచరించడం వల్ల వర్షాలు బాగా పడి పంటలు బాగా పండి ప్రజలంతా కూడా ఎటువంటి ఈతి బాధలు లేకుండా సుఖంగా జీవిస్తారు లోక కళ్యాణం ఇటువంటి కార్యక్రమాలు జరగడం చాలా విశేషమని వివరించారు. అదేవిధంగా శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి సంకల్పం మేరకు భగవద్గీత శ్లోకాలను అందరికీ కూడా నేర్పడము అనేది ఉద్యమంగా ప్రారంభించినట్లు అదే ప్రకారంగా మాధవసేవగా సర్వప్రాణి సేవ, స్వీయ




ఆరాధన సర్వ ఆదరణ అనే కాన్సెప్ట్ తో స్థాపించిన వికాస తరంగిణి సేవా సంస్థ సేవలను ఈ సందర్భంలో జియర్ స్వామి వారు గుర్తు చేస్తూ ఆ సేవలు స్థానికంగా ఉండే అన్ని దేవాలయాల్లో కూడా విస్తృతంగా జరపాలన్నారు. దేవాలయాల వల్ల సమాజానికి అందవలసిన ప్రయోజనము భక్తి జ్ఞానముతో పాటుగా సామాజిక స్పృహ కలిగించేవిగా ఉండాలని కాలేజీ విద్యార్థులతో జరిగిన సమావేశంలో సందేశాన్నిచారు.

# వివాహానికి చట్టబద్ధమైన వయస్సు పెంపు: చట్టం, పరిపక్వత మరియు సామాజిక బాధ్యత.....

**డా. జితేందర్ రావు తనుగుల,సీనియర్ జర్నలిస్ట్ & తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షుడు**

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 21...వివాహం అనేది కేవలం వ్యక్తిగత భావోద్వేగ బంధం మాత్రమే కాదు; ఇది చట్టపరంగా గుర్తింపు పొందిన సామాజిక వ్యవస్థ, బాధ్యతలతో కూడిన జీవిత ఒప్పందం. భారతదేశంలో బాల్యవివాహాలను అరికట్టేందుకు చట్టాలు అమలులో ఉన్నప్పటికీ, తక్కువ వయస్సులో జరిగే వివాహాల కారణంగా అనేక కుటుంబాలు సంక్షోభాలను ఎదుర్కొంటున్నాయి. యువ దంపతుల మధ్య పెరుగుతున్న విభేదాలు, కుటుంబ కలహాలు, విడాకులువివాహ వయస్సుపై చట్టపరమైన పున‘పరిశీలన అత్యవసరమని సూచిస్తున్నాయి.ప్రస్తుతం అమలులో ఉన్న బాల్యవివాహాల నిషేధ చట్టం, 2006 ప్రకారం, సెక్షన్ 2(ఋ) కింద 21 సంవత్సరాలు పూర్తికాని పురుషుడు, సెక్షన్ 2(ఏ) కింద 18 సంవత్సరాలు పూర్తికాని మహిళను “బాలుడు / బాలిక”గా నిర్వచించారు. ఈ చట్టం బాల్యవివాహాలను నిరోధించడానికి ఉద్దేశించబడినప్పటికీ, పురుషులుమహిళలకు వేర్వేరు వయస్సు పరిమితులు ఉండటం వల్ల సామాజికంగా మరియు చట్టపరంగా అసమానతలు ఏర్పడుతున్నాయి. అంతేకాకుండా, సెక్షన్ 3 ప్రకారం ఇలాంటి వివాహాలు స్వయంచాలకంగా చెల్లవు కాకుండా, బాధితుడి అభ్యర్థన మేరకు మాత్రమే రద్దు చేయగలిగేవిగా ఉండటం వల్ల అనేక న్యాయ, మానసిక సమస్యలు తలెత్తుతున్నాయి.18 నుంచి 21 ఏళ్ల మధ్య వయస్సులో ఉన్న అనేక మంది యువత భావోద్వేగాలకు లోనై, సరైన పరిపక్వత లేకుండానే వివాహ నిర్ణయాలు తీసుకుంటున్నారు. కుటుంబ సభ్యులతో చర్చ లేకుండా, భవిష్యత్ బాధ్యతలపై అవగాహన లేకుండా జరిగే అనేక ప్రేమ వివాహాలు చివరకు అపార్థాలు, ఆర్థిక ఒత్తిళ్లు, కుటుంబ ఘర్షణలకు దారితీస్తున్నాయి. దీని ప్రభావం కేవలం దంపతులకే కాకుండా, రెండు కుటుంబాలపై తీవ్రంగా పడుతోంది.ఈ చట్టం బాధ్యతను కూడా స్పష్టంగా నిర్దేశిస్తుంది. సెక్షన్ 9 ప్రకారం బాల్యవివాహం చేసుకున్న వయోజన పురుషుడికి శిక్ష విధించబడుతుంది. సెక్షన్ 10 ప్రకారం అలాంటి వివాహాలను నిర్వహించిన వ్యక్తులు శిక్షార్హులు. అలాగే సెక్షన్ 11 కింద బాల్యవివాహాన్ని ప్రోత్సహించిన లేదా అనుమతించిన తల్లిదండ్రులు, సంరక్షకులు, ఇతరులు కూడా నేరస్థులుగా పరిగణిం చబడతారు. అయినప్పటికీ, ఈ నిబంధనల అమలు ఆశించిన స్థాయిలో జరగకపోవడం వల్ల చట్ట ఆత్మ పూర్తిగా అమలుకావడం లేదు.ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన బాల్యవివాహాల నిషేధ (సవరణ) బిల్లు, 2021 మహిళల వివాహ వయస్సును 18 నుండి 21 సంవత్సరాలకు పెంచాలని, పురుషులతో సమానంగా చేయాలని సూచిస్తోంది. భావోద్వేగ స్థిరత్వం, ఆర్థిక స్వావలంబన, బాధ్యతాయుత నిర్ణయ సామర్థ్యం సాధార ణంగా 21 ఏళ్ల తర్వాతనే బలపడుతాయన్న వాస్తవాన్ని ఈ ప్రతిపాదన ప్రతిబింబిస్తుంది. పురుషులు మహిళలు ఇద్దరికీ వివాహ వయస్సును 21 సంవత్సరాలుగా సమానంగా నిర్ణయించడం ద్వారా లింగ సమానత్వం బలపడుతుంది, తొందరపాటు వివాహాలు తగ్గుతాయి, బాధ్యతాయుత పౌరులు రూపుదిద్దుకుంటారు. యువత విద్య పూర్తి చేసి, జీవన అనుభవం సంపాదించి, వివాహ జీవితం యొక్క నిజమైన అర్థాన్ని గ్రహించేందుకు ఇది తోడ్పడుతుంది. ఇది వ్యక్తిగత స్వేచ్ఛను హరించే చర్య కాదు; దీర్ఘకాలిక కుటుంబ శ్రేయస్సును కాపాడే అవసరమైన సామాజిక సంస్కరణ. వివాహం అనేది ఆవేశపూరిత నిర్ణయం కాకుండా, పరిపక్వతతో కూడిన స్పష్టమైన ఆలోచన ఫలితంగా ఉండాలి. వివాహ వయస్సు పెంపు దిశగా స్పష్టమైన చట్టాలు, కఠిన అమలు, సామాజిక అవగాహన



ద్వారా మాత్రమే స్థిరమైన కుటుంబ వ్యవస్థను, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలం. ఈ లక్ష్య సాధనలో చట్టసభలు, పౌర సమాజం, మీడియా సమిష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉంది.